# అధికారాంతమునందు...

## మంజుశ్రీ

ఉలకదు, పలకదు. ప్రయత్నం మీద వెక్కుల నాపుకుంటున్నది. పెదవి విప్పితే వగపు బయట కురుకుతుందని భయం కాబోసు-తాళం వేసినట్టుగా బిగించింది చిన్నమూతి.

నునులేత బుగ్గల మీద కన్నీళ్ల చారికలు కనపడుతూనూ వున్నాయి. చక్కగా నున్నగా కురులు దువ్వుకుంది.

కన్నీటి చారికల దగ్గర పౌడరు కరిగిపోయింది. పసితనం సువాసన ఎత్తుకొని ముద్దెట్టుకొని గారాబం చేయాలనిపిస్తున్నది ఆ చిన్న ముద్ద బంతిపువ్వు లాంటి ఐదేళ్ల పాపని చూస్తుంటే.

ఓ జడలో గులాబి పువ్వు. బడి వేషమేమో నారింజపండు రంగు ఫ్రాకు.

చుట్టూ పదిమంది చేరారు. ఎక్కడమ్మా పాపా మీ ఇల్లు! మీ నాన్నగారి పేరేమిటి? మీ అమ్మ పేరేమిటి?

ఒక్కదానికీ సమాధానం చెప్పదు.

తొమ్మిది మించి ముందుకు ఎంత త్వరగా జరుగుదామా అని గింజుకుంటున్నది గడియారం ముల్లు. సిటీ బస్సులు ప్రతిరోజూ నెత్తురు వత్తిడి వృద్ధి చేస్తాయి. మరీ రద్దీగా మనుషులు ఒకరి నొకరు నొత్తుకుంటున్నట్లూ తొక్కుకుంటూన్నట్లూ వుంటే ఆ బస్సులు కొన్ని స్టాపులలో ఆగవు కూడాను.

తొమ్మిదికే ఎండ మాడ్చేస్తున్నది. ఆ స్టాప్ దగ్గర నిలవ నీడకోసం వున్న ఆచ్ఛాదన కూడా వేడెక్కుతున్నది. ఎక్కడ నుంచి వచ్చింది ఈ చిన్న పాప. ఏడాది నుంచి ఈ బస్సు స్టాపులో ఈవేళప్పుడు నుంచుంటున్నా ఎప్పుడూ కనిపించదే!

మంద నుంచి తప్పిన చిన్న లేడిపిల్లలా వుంది. పదువు నుంచి ఒంటరిగా వచ్చిన గువ్వపావురంలా వుంది. ఎవరి బుజ్జో ఏమో!

అడిగిన ప్రతిమాటకూ తల తిప్పుతుంది కాని మాటాడదే. నాలుగో ఏడు అప్పుడే వెళ్లిందో ఏమో. ఇప్పుడు రెండో ఏటనే బడికి పంపించేస్తారుగా ఖర్మ. అది తప్పనిసరో! లేక నవీన నాగరికతను వంట బట్టించుకుంటున్న లక్షణమో! లేదా సమాజంలో కోరుకునే స్థాయికీ, హోదాకు సంకేతమో! నాగరిక యాంత్రిక జీవిత ప్రలోభమో!

ఇంటి దగ్గర చిన్నపిల్లలను కనిపెట్టుకుని ఎవరూ మాసేవాళ్లు లేకపోవటం వల్ల లేత రెక్కలు రాగానే నడకరాగానే చదువుల కొట్లలో చేర్చేస్తారు గాబోలు పిల్లల్ని. బాబా బ్లాక్ షీపూ, మమ్మీ, డాడీ కదుంగదు కర్ణపేయములూ.....

నీ పేరేమమ్మా పాపా - అని ఇద్దరు ముగ్గురు అడిగారు. ఆ స్టాపులో ఎక్కే మహిళలు కూడా చేరదీసుకుందామనీ బుజ్జగిద్దామనీ ప్రయత్నించారు. కాని పలకలేదు పాప.

బలవంతంగా ఎత్తుకున్నాను. నా బస్సు వచ్చేస్తే ఎట్లా? ఈ పాపను ఇక్కడ వదిలేస్తే ఎట్లా? ఏదో బస్సు వచ్చేసింది. పాపను పలకరించే ప్రయత్నంలో వున్న ఐదారుగురు ఉద్యోగులూ, ఇద్దరు ముగ్గురు ఉద్యోగినులు వెళ్లారు, నా పరిరక్షణకు అప్పగించినట్లుగా. కొంచెం దూరంలో వున్న కిరాణా కొట్లో రెండు చాక్లెట్లో, నిమ్మ బిళ్లలో కొని బుజ్జగించి ఇల్లూ, అమ్మా నాన్నా వైనం తెలుసుకొందామని అటు తిరుగుతున్నాను. ఇబ్బందిగానూ అసహనంగానూ కిందికి జారిపోదామని చూస్తున్నది పాప. దింపెయ్యమని కాబోలు గింజుకుంటున్నది. గుబ గుబలాడుతున్నది.

ఎలాగూ ఈ పూట ఆఫీసుకు లేటవుతుంది. అయితే అవుతుంది. ఏం చేస్తాం! ఇలా ఈ ఎండకు పాపని ఇక్కడ వదిలిపెట్టి పోవడం సుతరామూ మనస్కరించడం లేదు.

"ఇక్కడున్నావుటే దరిద్రపుదానా! నా ప్రాణం తీసేశావు. నాకు చావైనా వచ్చించి కాదు."

ఆ తల్లి కళ్లలో ఊరటో, సంతోషమో, దుఃఖమో, కోపమో, విసుగో, వేసటో. ఆ లేత బుగ్గల్ని పిండుతుందో, ఆ బుజ్జి వీపు మీద రెండు అంటిస్తుందో ఏమో అన్నంత దార్ష్ట్యం చేస్తున్నది. పాతికేళ్లుంటాయి ఆ పడుచుకు. ఆందోళన వల్ల, ఉద్వేగం వల్ల ముఖమంతా వాడిపోయివుంది. ఆఫీసు కోసం చేసుకున్న సింగారం అలసట వల్ల చెదరిపోయింది. రూపు రేఖలు వైఖరీ చూస్తుంటే ఉద్యోగినిలా వుందా అమ్మాయి. "మాశారా. దీనికోసం గంటసేపటి నుంచీ వెతక లేక చస్తున్నాను. కాలనీ అంతా గాలించాను. ఎక్కే గుమ్మమూ దిగే గుమ్మమూనూ, ఎక్కడా కనపడదు. బడికి వెళ్లాను. అక్కడా లేదు. గుండె బేజారెత్తిపోయింది" అంటూ వుండగా కళ్లమ్మట నీళ్లుబికాయి. కంఠం గద్గదమైపోయింది. ఏడ్చేసిందావిడ. జుట్టు చెదరి, కళ్లలో ఆత్రుత కొట్టవచ్చినట్టుగా కదలాడుతూ వుండగా నా చేతుల్లోంచి పాపను అందుకోవటానికి చేతులు చాచింది.

అమ్మ కొట్టినా సరే, అమ్మ దగ్గరకే వెడుతుందట. నా దగ్గర వుండదుట.

"మాటలు సరిగా రావా అమ్మా. ఒక్క పలుకూ పలకలేదు. తెలుగు తెలియదేమో అనుకున్నాను."

వాళ్లమ్మకి చాలా అవమానం అనిపించింది. "అయ్యో మాటలు రాకపోవటమేమిటండీ. చిలకలాగా కబుర్లు చెపుతుంది. వసపిట్టలాగా వాగుతుంది. ఆ కబుర్లకి నోరు మూతపడందే! ఏరా కన్నా, బంగారీ, అంకుల్ అడిగితే పేరు చెప్పలేదుట్రా, చెప్పు చెప్పూ చక్కగా చెప్పు, సుషమా, సుషమా అని చెప్పూ" అని హాయిగా బడలిక తీరినంతగా, అలసట పోయినంతగా వాళ్లమ్మ జన్మ సాఫల్యం లభించినంత అందంగా నవ్వింది. ఆ పలువరస మురిసిపోయింది తన బిడ్డను చూసుకుని, కసుగందకుండా తన కందినందుకు.

"ఎక్కడుంటారమ్మా మీరు."

ప్రాప్తిలేదు. రేపు మెమో ఎలాగూ తప్పదు. చీవాట్లూ, చీదరింపులూ, సంజాయిషీలు,నా శ్రార్థం-"

"ఏమిటమ్మా అంత జైల్లా వుంటుందేమిటి మీ ఆఫీసు?"

"జైలు కాదు, పాడూ కాదు, ఎవరూ ఏం పనిచెయ్యరు. చేసినట్లు నటిస్తారు. మీక్కూడా



"రోజూ ఇదే వరస బాబుగారూ. నన్ను ఆఫీసుకు వెళ్ల వద్దంటుంది. నేనే స్వయంగా బళ్లోదించి ఆఫీసుకు వెళ్లిపోతాను. అందువల్ల ఇవ్వాళ ఈ ఎత్తుఎత్తింది."

"కొత్తగా వచ్చారమ్మా ఈ కాలనీకి?"

"అవునండీ ఆర్నెల్లయింది. ఆయన హెచ్. సి. ఎల్.లో పనిచేస్తారు. ఇక్కడి నుంచైతే కంపెనీ బస్సు వుంటుంది కదా అని వచ్చాం. ఏడింటికే వెళ్లాలాయన. నీళ్లెప్పుడొస్తాయా అని రాత్రంతా నిద్రవుండదు. ఒక్కోసారి అర్థరాత్రే వస్తాయి. మామూలుగా నాలుగున్నరకు వస్తాయి. మీకూ అంతే కదా. పదిహేడు 'సి'లో వుంటున్నాం సార్. మిమ్మల్ని నేను ఎరుగుదును. నన్నుమీరు ఎరుగరు లెండి. ఒకటి రెండుసార్లు మిమ్మల్ని చూశాను. కమ్యూనిటీ హాల్లో మీరు మాట్లాడినప్పుడు విన్నాను. గుడి దగ్గర ఒకసారి మీరు ఉపన్యాసం చెప్పారు."

"ఏ ఆఫీసులో పనిచేస్తున్నావమ్మా?'

"ఉందిలెండి ఒక ముదరష్టపు ఆఫీసు. సనత్ నగర్‌లో. చూడండీ సిటీలో ఇల్లు దొరకడం ఎంత కష్టమో. ఆపైన రెండు గంటలు పడుతుంది...సిటీ బస్సు దొరికీ, సమయానికి చేరీ - పనిచేయకపోయినా, తెలియకపోయినా, కాల్లుండే పెద్ద ఆఫీసర్లు, సమయానికి ఆఫీసుకు రాకపోయినా చెల్లుతుంది. ఎప్పుడు వచ్చినా అడిగే వాళ్లుండరు. ఇక కింది ఉద్యోగుల మీద మాత్రం ధాంధూంలు చేస్తారు. అయ్యో నా మతి మండ. సారీ. మా పాప వల్ల మీకు కూడా ఇవాళ ఆఫీసుకు లేటయింది కాబోలు. ఏం చేసేది చెప్పండి. పెద్దవాళ్లెవరూ లేరు. మా అమ్మగారిని వచ్చి పదిరోజులైనా వుండి వెళ్లమంటే ఆమె కొడుకు దగ్గర్నుంచి రాదు. మీ ఉపకారం ఎన్నటికీ మరిచిపోలేను. ఇవాళ ఎలాగూ నాకూ ఆఫీసు తెలుసనుకుంటాను. కోనేటి రావని మా ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, ఒక్క ముక్కరాదు. ఏదో చెత్త పుస్తకం చేతులో పెట్టుకొని బొమ్మలు చూసుకుంటూ కూచుంటాడు. పది గంటల కల్లా ఆఫీసుకి చేరితేచాలు. తరువాత పనిచేసినా చేయకపోయినా ఫర్వాలేదు. ఎదురుగా కూచుని వెధవ కబుర్లు చెపితే చాలు. ఆబగా

సంతోషిస్తాడు. ఇక మా డైరెక్టరున్నాడంటే పరమ కర్కోటకుడు. రోజుకు మూడు మెమోలివ్వటమంటే పరమ సంతోషం. అర్థం పర్థం వుండదు. ఫలాని రోజున ముందుగా అనుమతి పొందకుండా శెలవు ఎందుకు పెట్టావు? నిన్నటి రోజున ఆఫీసు వేళలో న్యూస్ పేపరు చదువుతున్నట్టుగా మాశాను? ఇదీ వరస.

"మిమ్మల్ని ఇప్పటికే విసిగించాను. నాదో రిక్వెస్టు. బస్సు దిగి ఇలా మీరు కుడివేపుకి మళ్లుతారు కదా? ఎడమవైపు నాలుగో ఇంట్లో ప్రకాశరావు గారింట్లో వుంటున్నాం మేము. మా వారికి మిమ్మల్ని పరిచయం చేయాలని నాకెంతో కోరిక. ఆయన శనివారం ఆదివారం మొదటి షిఫ్టుకాగానే వచ్చేస్తారు. దయచేసి మా ఇంటికి రాండి. పాపా నమస్తే చెప్పమ్మా, అంకుల్‌కి నమస్తే చెయ్యి."

ఆ కన్నె, ఆ దుఃఖం ఎటు పోయినాయో ముఖమంతా పుట్టే బుగ్గలు మాత్రమే కనపడేలాగా చేసి తల్లి భుజం మీద మోము వాల్చి కాళ్లు ఆడిస్తున్నదల్లా నాకేసి తిరిగి చిన్న చేతులు సగం సగం జోడించింది సుషమ. "నా పేరు కాంతిమతి. మా వారు సుందరరావు. మాది పదిహేడు సి ..."

ఆమె నమస్కారం పెట్టి సంతోషంతో పాపని తిట్టుకుంటూ దీవించుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయింది.

పదీ ముప్పైకి కాని నాకు బస్సు చిక్కింది కాదు.

* * *

నాల్రోజుల తర్వాత కాలనిలో బస్సుదిగుతూ వుంటే కాంతిమతి కన్పించింది. మనసారా నవ్వుతూ చేతులు జోడిస్తుంటే," సుషమా ఏ మంటున్నదమ్మా, బడికి వెళుతోందా?"అని ఆప్యాయంగా పలకరించాను.

"అంకుల్ ప్లీజ్, ఇప్పుడే పది నిమిషాల్లో వెళుదురుగాని రాండి, రాండి. మా వారు కూడా ఇంట్లో వున్నారు. మీ గురించి ఆయన ఆ రోజు ఎంతో ఇదైనారు. మీ ఇంటి నెంబరు నాకు తెలుసు. నూట నలభై మూడు కాదా. మేం ఇద్దరం వద్దామనుకున్నాం కూడాను మీ ఇంటికి. ప్లీజ్, ప్లీజ్ ఒక్కసారి రండి. ఇప్పుడే వెళుదురు గాని!"

పోనీ నాలుగడుగులే కదా, సుషమాని ఒక్కసారి మాసినట్లూ వుంటుంది అని ఆమెను అనుసరించాను.

దొంగపిల్ల, తండ్రి కళ్లు మూసి ఆటలాడుతున్నది. దాగిరి మూతలట. "సుష్మీ ఎవరొచ్చారో మాడు. అంకుల్‌కి నమస్తే చెయ్యి."

నాకు నవ్వొచ్చింది. తనకీ, తన బిడ్డకీ కూడా నేను అంకుల్‌నే!

సుందర్రావుకి పరిచయం చేసింది.

పరిచయాలు కలబోసుకుంటున్న ఆప్యాయ వాతావరణంలో కమ్మని టీ తెచ్చియిచ్చింది కాంతిమతి. ఆ వీథిలోనే కిరాణా కొట్లో సరకుల సంచీ సర్దించి వచ్చిందట," ఇప్పుడే అయిదు నిమిషాల్లో వచ్చేస్తాను సార్, వెళ్లిపోకండి, కూచోండి సార్" అని సుందర్రావు వెళ్లాడక్కడి నుంచి. ఆ రోజు కాంతిమతి చెప్పిన తన ఆఫీసు వాతావరణం గుర్తొచ్చి కుతూహలం ఆపుకోలేక నేను అడిగాను. "ఏమ్మా మీ డైరెక్టరు నీకు మర్రోజున మెమో ఇచ్చాడా?"

కొందరు నవ్వితే స్విచ్ నొక్కి విద్యుద్దీపం వెలిగినట్టుగా వుంటుంది. అలాగా నవ్వింది కాంతిమతి. "మెమో అంటే గుర్తు వస్తున్నది. మీరు ఏమీ అనుకోవద్దు అంకుల్, ఇదేమిటి ఇలా అసభ్యంగా మాటాడుతుందేమిటి అని. ఓ సారి ఏమైందో తెలుసా? నా కొలీగ్ విమల అని రిసెర్చ్ సెక్షన్‌లో పనిచేస్తుంది లెండి. కొత్తగా ఆఫీసులో చేరింది. ఇంకా మూడు నెలలో నాలుగు నెలలో అయింది. ఒంట్లో బాగులేకనో, కొత్తగా చేరడం వల్లనో, అడ్జెస్ట్ కాలేకనో, బెరుకుతనం వల్లో, భయం వల్లో ప్రతివారం ఒకటి రెండు రోజులు సెలవు కావాలంటూ శెలవు చీటీ పంపించేది. కర్కోటక రావు గారు అగ్గిరాముడై,' ఇంత తరచుగా సెలవు పెట్టటానికి వీల్లేదు. ఈ ఆడవాళ్లతో వచ్చిన చిక్కు ఇదే. చేరిన ఏడాది కాకుండానే ఆర్నెల్లు సెలవు కావాలంటారు. ఫామిలీవే అయితే సరేసరి. ఎలాగూ తప్పనే తప్పదు '- అని ఇమ్మిడియేట్ కింది అధికారుల దగ్గర రుస రుసలాడేవాడుట. వాళ్లు చిలవలూ పలవలూ కల్పించి వెకిలి వ్యాఖ్యా ప్రసంగాలు చేసేవాళ్లు." అంటూ

పవిట చెరగు నోటికి అడ్డం పెట్టుకుని నవ్వాపుకుంది కాంతిమతి.

"మీరేమీ అనుకోవద్దు అంకుల్, ఇలాంటి తెలివి తక్కువ ఆఫీసు సీక్రెట్స్ మీకు చెప్పేస్తున్నందుకు. ఓసారి మా విమల డాక్టరు పరీక్ష చేయించుకోవాలి 4 రోజులు సెలవు కావాలని సెలవు చీటీ పెట్టింది.

"అతి తెలివి తీవ్ర క్రమశిక్షణ కర్కోటకరావు మా డైరెక్టర్, విమలకి ఒక మెమో ఇచ్చాడు. 'గత నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ, 14 నుంచి 17, 23 నుంచి 26 సెలవు పెట్టటమైతే నేమి, సెలవులుండటమైతే నేమి జరిగింది కదా. అప్పుడెందుకా పరీక్షలు చేయించుకోలేదు. ఇట్లా అయితే పరిశోధనా తీవ్రత భంగం కాదా? ఫామిలీవే అయితే ఎలాగూ 4 నెలలు సెలవు తప్పదు. ప్రభుత్వం వారందుకే ఫామిలీ ప్లానింగ్ గురించి చెవినిల్లు కట్టుకుని చెపుతున్నారు. ఒక వేళ అటువంటిదేమైనా వుంటే ఏకంగా 6 నెలలు శెలవుకి అప్లై చేస్తే లీవ్ వేకెన్సీలో మరో ఎవరినైనా చేర్చుకుని పని ఆగిపోకుండా త్వరితగతిని చేయించవచ్చు. ఇక ముందు తరచు శెలవు పెడితే మంజూరు చేసే అవకాశం లేదు. ఇప్పటికిది మూడోసారి హెచ్చరించడమైనది' అని ఆ మెమో సారాంశం.

"మాకు నవ్వూ, ఏడుపూ కలగలపు పర్యంతమైంది. రోషం వచ్చింది. చాలా అనుచితం ఈ అవివేకం, దౌర్జన్యం, అథారిటీ అనిపించింది. విమల పాపం ఆ రోజంతా ముఖం చిన్నపుచ్చుకుంది. కన్నీళ్ల పర్యంతమైంది. మేము ఎంతో వోదార్చాం. ధైర్యంగా ఇలా రాయాల్సిందని సలహా చెప్పాం. అదే నిజం కూడాను.

'డైరెక్టరు గారు అనుచితంగా ఇటువంటి మెమో ఇవ్వటం తగదు. సభ్యతను మేరమీరిన భావజాలాన్ని సంజాయిషీ కోరుతూ ప్రదర్శించటం చింత్యం. నాకు పెళ్లే కాలేదని విన్నవించుకుంటున్నాను.' అని ముక్తసరిగా వ్రాయాల్సిందిగా సలహా చెప్పాం, నేనూ నాతోపాటు మా సెక్షన్‌లో ఇద్దరమూ.

'నిజంగా ఒంట్లో బాగులేకపోవడం వల్లా, రోగిష్టి తండ్రికి సపర్య చేయాల్సిన ఆందోళన వల్లా, ఇంటి జంజాటం వల్లా ఆ నెలలో రెండు మూడు మాట్లు సెలవు పెట్టాల్సిరావడం అనివార్యమైందనీ, ఆర్నెల్లు సెలవూ, పది నెలలు సెలవూ తనకు అవసరమయ్యే ప్రసక్తే లేదనీ, తానింకా అవివాహితురాలేనని, మనస్సుని ఆఘాతానికి గురిచేసే అటువంటి మెమోలు ఇవ్వకూడదనీ దాని వల్ల యజమాని ఉద్యోగి సంబంధాలు విచ్ఛిన్నకర పరిణామాలకు దారితీస్తాయని, సక్రమంగా బాధ్యతాయుతంగా చేయాల్సిన పనికి అవి ఆటంకమవుతాయనీ, ఇక ముందు ఇటువంటి అనుచితమైన మెమోలు తాను అందుకోబోదు అని ఆశిస్తున్నానని కొంచెం, ఘాటుగానూ, ధైర్యంగానూ రాసింది విమల.

"అంతటితో ముగించవచ్చా. విమల ఇచ్చిన ఈ

## ఇక్కడి జీవితం

ఇక్కడి మనుష్యులకు
హృదయం వుండదు
ఒకవేళ వున్నా
దానికి స్పందనలు వుండవు
ఇక్కడ అంతా
యంత్రాల రణగొణ ధ్వనులే తప్ప
ఆప్యాయత నిండిన పలకరింపులు వినిపించవు
మనిషి జీవితంలో
నేడు పెరుగుతోంది స్పీడు
కానీ, ప్రతి ఒక్కరికీ
మృగ్యమౌతోంది మమత నిండిన తోడు

ఎటు చూసినా కోలాహలం
ఎద లోపల హాలాహలం
పెదవులపై జీవం లేని చిరునవ్వు
జీవితమే ఒక ప్లాస్టిక్ పువ్వు
ప్రేమ రాహిత్య జీవితంలో బాధ్యతల
బందిఖానాలో
అనుక్షణం టెన్షన్లతో
అనుభూతుల్లేని అనుభవాలతో
జీవితం సాగిస్తున్నారు
బతుకును 'సాగ'దీస్తున్నారు

—ఎస్. అబ్దుల్ ఖాలిక్

సరజాయిషీ మాసి తోకతొక్కిన పాములాగా అయినాడు మా డైరెక్టర్. మా ఆఫీసు ఇలు పునిస్త్రీ కాదు, అలు విధవా కాదు. పై అధికారులకు విన్నపాలు పంపుకుందామంటే అవి తొక్కిపడతారు. ఒకవేళ పంపినా అవి వీళ్లే పోయి ఆ అధికారులకు చదివి చెప్పాలో ఏమో. వీళ్లు ఏం చెపుతారో, వాళ్లు ఏం వింటారో - అసలు పంపనే పంపరు. పంపితే తమ వక్ర భాష్యాలు జోడిస్తారు. విమల ఇచ్చిన సంజాయిషీకి మా డైరెక్టర్ అసలే కోతి, ఆ పైన కల్లుతా.... ఆ తరువాత తేలు..... అన్నట్లు' ఈ ఉద్యోగిని చాలా దురుసుగా, అవిధేయంగా, పై అధికారుల అమూల్యమైన సమయాన్ని అనవసరంగా వృధాపరుస్తూ సమాధానం రాయటం శోచనీయం. ఆ పైన తీవ్రమైన క్రమ శిక్షణ చర్య తీసుకోవటానికి పాత్రంగా వుంది ఆ మాటల పొందిక. ఫామిలీవే అంటే నెల తప్పటానికి. వివాహం కావటం, కాకపోవడం, ఇవన్నీ అసందర్భ ప్రసంగాలు. అయినా కాకపోయినా అవనూవచ్చు, కాకపోనూ వచ్చు. బట్టతలకూ మోకాలికీ ముడిపెట్టే ఇటువంటి సంజాయిషీ ఇంకోసారి ఇస్తే తీవ్రంగా గర్హించవలసి వుంటుంది. కఠినమైన క్రమశిక్షణ చర్య తీసుకోవాల్సి వుంటుంది. ఇటువంటి అపసవ్యపు సంజాయిషీ వల్ల ఆఫీసు వాతావరణం కలుషితమై పోయింది. ఈ ఉద్యోగిని మూడు రోజుల్లోగా తగిన వివరణ పూర్వక లిఖిత సానుతాప క్షమాపణం తెలియజేయకపోతే, అటువంటి సానుతాప ప్రకటన తన వద్ద లేదని భావించి తగిన తీవ్రచర్య జరుపబడును' అని మళ్లీ ఇంకొక మెమో ఇచ్చారు మా ఆఫీసు వాళ్లు మా విమలకు!"

"ఇది నాగరిక సమాజమనీ, తాను పెళ్లాం బిడ్డా పాపాతో బతుకుతున్నానీ బానిస సమాజం కాదనీ స్పృహ వుండదా మీ డైరెక్టర్‌కు" అని అడిగాను నేను.

"మాకూ అదే అనుమానం" అన్నది కాంతిమతి.

"కట్టిన సరుకుల్లో టీ పాకెట్టో, వేరుశనగ పొట్లమో తారుమారై కనపడకపోతే, ఆ తొక్కిడిలో ఆలస్యమైపోయింది ... ఏమనుకోకండి సార్ ..." అని క్షమాపణలు చెపుతూ వచ్చాడు సుందర్రావు.

"ఇంకొంచెం టీ తీసుకోండి అంకుల్" అంటోంది కాంతిమతి.

"వద్దమ్మా, ఆ ఫ్లేవర్ ఇంకా నా ముక్కుకి తగులుతూనే వుంది. ఎప్పుడైనా సాయంకాలం మీ ఇంటి కొచ్చి ఒక కప్పు టీ అడిగి మరీ పుచ్చుకుంటామ" అన్నాను. కాంతిమతి పాపాయిలాగా చక్కగా నవ్వింది.

ఇంటికి వస్తూ ఈ సమాజం, ఈ ఆఫీసులు, ఈ ఉద్యోగాలు, వీటి పరమార్థం ఏమిటా అని ఆలోచిస్తూ నడుస్తుంటే దిగులైంది నాకు.

తన కుటుంబమూ, తన పిల్లలూ బాగుండాలనీ, వాళ్లను తాను పూర్తిగా ప్రేమించాలనీ, భద్రత కల్పించాలనీ అనుకొనే నాగరిక సమాజం వ్యక్తితోటి మానవ సమాజం పట్ల అంత తల విసురు, కాఠిన్యం, అవివేకం, పొగరు, ద్రోహ బుద్ధి ఎట్లా వ్యక్తం చేయగలడా అనేది భేతాళ ప్రశ్నలాగా మిగిలిపోయింది.

బహుశా తమ కుటుంబంలో వాళ్లకు శాంతి, తృప్తీ స్థాయి చిక్కకపోవడం వల్లనే ఇట్లా సమాజద్వేషులూ దాంభికులూ బుద్ధి హీనులూ అవుతున్నారేమో ఈ పెద్దలు.

కాలనీలోని పార్కులో ఆడి తోటి చిన్నారులతో ఇంటికి వస్తూ వేలు నాకేసి చూపుతూ ఎదురుపడింది సుషమ. "పాపా మా ఇంటికి రావా" అంటున్నానా తుర్రుమంది.

*

